ప్రజాజ్యోతి
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | 25 | జూన్ | 2024 | పేజీలు : 6



## అగ్రికల్చర్ డ్రోన్ల పనితీరును పరిశీలించిన కలెక్టర్ జితేష్ పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్ 24, ప్రజాజ్యోతి:** గోదావరి వరదల నుంచి ప్రజలను రక్షించేందుకు ఈసారి సరికొత్తగా వినియోగించనున్న అగ్రికల్చర్ డ్రోన్ల పనితీరును జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సోమవారం ఐడిఓసి ప్రాంగణంలో పరిశీలించారు. ఖమ్మం నుంచి ప్రత్యేకంగా తెప్పించిన డ్రోన్ పనితీరుపై డెమో విధానాన్ని, అదేవిధంగా పలువురు గజ ఈతగాళ్లు వరదల సమయంలో చేపట్టనున్న

2లో ▶



- ఒకే విభాగంలో తిష్ట వేసుకొని కూర్చున్న వైనం..!
- ఆయా శాఖపై ఆధిపత్యం కొనసాగింపు..?
- సంస్థ నిబంధనలు వీరికి వర్తించవా...?
- ఆ విభాగ అధికారిపైనే పెత్తనం..?
- ఉన్నతాధికారులు చొరవ చూపి లాంగ్ స్టాండింగ్ వారిని బదిలీ చేయడం సాధ్యమేనా..!

# లాంగ్ స్టాండింగ్‌కు... బదిలీలు ఉండవా..?



సాధారణంగా ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల్లో నిబంధనల మేరకే సుమారుగా 3 ఏళ్ళు పూర్తి కాగానే ఉద్యోగులు, సిబ్బందిని ఇతర ప్రాంతాలకు బదిలీ చేయడం సహజమే. కానీ సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో మాత్రం వాటికీ భిన్నంగా కొన్ని ఏళ్లుగా ఒకే ఏరియాతో పాటు ఒకే విభాగంలో తిష్ట వేసుకొని కూర్చున్న వారు ఉన్నారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదనే చెప్పొచ్చు. పైగా లాంగ్ స్టాండింగ్ లో ఒకే విభాగంలో ఉన్న వారు ఆయా శాఖలలో పెత్తనం చేయాల్సిస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా వారికి అనుకూలంగా ఉన్న వారికి పని భారం లేకుండా అన్ని వారై చూసుకుంటున్నట్లు తెలుస్తుంది. మరి ముఖ్యంగా ఆ విభాగ అధికారిపైనే పెత్తనం చలాయిస్తూ వారి ఇస్తానుసారంగా వ్యవహరిస్తున్నారనే అపవాధు లేకపోలేదు. లాంగ్ స్టాండింగ్ సిబ్బంది సమయపాలన పాటించకుండా వారికి ఇష్టం వచ్చిన సమయానికి వచ్చి మస్టర్ వేసుకొని ఎదో మొక్కుబడిగా విధులు పూర్తి చేసుకొని ముందుగానే ఇంటికి వెళ్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. మరి ముఖ్యంగా ఇల్లందు సింగరేణి వైద్యశాలలో ఇదే తంతు కొనసాగుతుందనే ప్రచారం జరుగుతుంది. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, ఇస్తానుసారంగా వ్యవహరిస్తూ, ఆ శాఖపై పెత్తనం చేస్తూ, ఆ శాఖ బాధ్యుల మాటలను పెడ చెవిన పెడుతతూ లాంగ్ స్టాండింగ్ గా ఒకే విభాగంలో కొనసాగుతున్న వారిని గుర్తించి బదిలీ చేయాలని పలువురు కార్మికులు కోరుతున్నారు.



■ ఇల్లందు, ప్రజాజ్యోతి




## సికిల్ సెల్ అనీమియా వ్యాధిని శాశ్వతంగా నివారించాలి..

**గిరిజన గ్రామాలలోని క్యాంపులు నిర్వహించి, అవగాహన కల్పించాలి..**

**మినిస్టరీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ జాయింట్ సెక్రెటరీ జయ..**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్ 24, ప్రజాజ్యోతి:** సికిల్ సెల్ అనీమియా వ్యాధిని శాశ్వతంగా నివారణ చేయడానికి ఈనెల 19 నుండి జులై మూడో తారీకు వరకు ట్రైబల్ ఏరియా లోని గిరిజనులకు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి తప్పనిసరిగా స్కీనింగ్ టెస్టులు నిర్వహించి వ్యాధి నిర్ధారణ అయితే తప్పనిసరిగా సరి అయిన చికిత్సలు అందించాలని మినిస్టరీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ జాయింట్ సెక్రెటరీ జయ అన్నారు. సోమవారం నాడు న్యూఢిల్లీ నుండి జిల్లా కలెక్టర్లకు ఐటీడీఏ పీవో లకు సిఖిల్ సెల్ అనీమియా వ్యాధి గిరిజన గ్రామాలలో ఆదివాసి గిరిజనులకు శోకకుండా తీసుకోవలసిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధి అనేది ఒక సమూహం అని హిమోగ్లోబిన్ శరీరంలోని వివిధ కణాలకు ఆక్సిజన్ సరఫరా చేయడంలో బాధ్యత వహిస్తుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమం ప్రత్యేకంగా గిరిజన గ్రామాలలోని గర్భిణీ స్త్రీలు మరియు గిరిజన పిల్లల కొరకు ప్రత్యేకంగా రూపొందించబడినదని గిరిజన ఏరియాలోని గిరిజనులకు ఎటువంటి వ్యాధులు సోకకుండా సికిల్ సెల్ అనిమయ


మిగతా 2లో.. ▶

# సికిల్ సెల్ అనీమియా వ్యాధిని శాశ్వతంగా నివారించాలి..

(మొదటి పేజీ తరువాయి)

వ్యాధిని పారదొలడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా గిరిజన గ్రామాలలోని హాబిటేషన్స్ లలోని గిరిజన ప్రజలకు, పాఠశాలల్లో, పిహెచ్సి లలో, అంగనవాడి సెంటర్లలో, ఈ వ్యాధి గురించి ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి తప్పనిసరిగా 0 నుండి మొదలుకొని 40 సంవత్సరాలు ఉన్నవారికి స్కినింగ్ టెస్టులు చేయాలని అన్నారు. ఈ వ్యాధులు దరిచేరకుండా ఉండాలంటే ప్రతి రోజు క్రమం తప్పకుండా నీటిని పుష్కలంగా తాగాలని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, హిమోగ్లోబిన్ కు మేలు చేసే పండ్లను ఎక్కువగా తీసుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, ఈ విధంగా జాగ్రత్తలు పాటిస్తే ఎటువంటి రోగాలు దరి చేరవని ప్రజలకు తప్పకుండా తెలియజేయాలని అన్నారు. ప్రతిరోజు గిరిజనులకు క్యాంపులు నిర్వహించి, స్కీనింగ్ టెస్ట్ లకు సంబంధించిన ఫోటోలు, వీడియో గ్రాఫులు దానికి సంబంధించిన రిపోర్టులు తప్పనిసరిగా పంపించాలని, మెడికల్ క్యాంపులు, స్కి నింగ్ టెస్టులకు సంబంధించిన ప్రగతిని అప్పగించిన వైద్య సిబ్బంది తప్పనిసరిగా పూర్తిచేసే విధంగా వైద్యాధికారులు పర్యవేక్షణ చేస్తూ ఉండాలని అన్నారు.

అనంతరం భద్రాద్రి జిల్లా కలెక్టర్




జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న 50 ఆశ్రమ పాఠశాలలో, 23 పీఎంహెచ్ హాస్టల్లో,30 వసతి గృహాలలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు మరియు ఆదివాసి గిరిజన గ్రామాలలో సికిల్ సెల్ అని మీయా వ్యాధి నిర్ధారణ వైద్య శాఖ ద్వారా క్యాంపులు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి సికిల్ సెల్ అనీమియా టెస్టులు నిర్వహిస్తున్నామని, ఈ వ్యాధి గురించి అందరికీ అవగాహన కల్పిస్తున్నామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, అదనపు డి ఆర్ డి ఓ ఎన్ రవి, జిల్లా ఉపాధి కల్పనాధికారి తదితరులు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ డ్రోన్ల పనితీరును పరిశీలించిన కలెక్టర్ జితేష్ పాటిల్

(మొదటి పేజీ తరువాయి)

రక్షణ చర్యలను సైతం కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో జిల్లాలో వరదలు తాకిడి అధికంగా ఉంటుందని ఇందుకోసం ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ఈసారి సరికొత్తగా అగ్రికల్చర్ డ్రోన్లను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ప్రజలను వరద ముంపు నుంచి రక్షించేందుకు ఈ డ్రోన్లు ఎంతగానో ఉపయోగ పడనున్నాయని అన్నారు. వరదల్లో కొట్టుకపోతున్న వ్యక్తులను రక్షించేందుకు అగ్రికల్చర్ డ్రోన్లను ఉపయోగిస్తామని, అదేవిధంగా వరదల్లో చిక్కుకుపోయిన వ్యక్తులకు మంచినీటితో పాటు ఆహార పదార్థాలను వీటి ద్వారా అందిస్తామని తెలిపారు. ఈ డ్రోన్ 90 మీటర్ల ఎత్తు, 250 మీటర్లు దూరం వరకు ఎగిరే అవకాశం ఉందని దీని ద్వారా వాగులు,లో లెవెల్ వంతెనల



చిక్కుకుపోయిన వ్యక్తులకు తాళ్లను పంపి వారిని రక్షించవచ్చు అని చెప్పారు. అగ్రికల్చర్ డ్రోన్లను వినియోగించే విధానంపై సిబ్బందికి సరైన అవగాహన కల్పిస్తామని చెప్పారు. వరదల సమయంలో ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తినష్టం జరగకుండా చూడాలన్నదే ప్రధాన ధ్యేయమన్నారు. అధికారులు వరదల సమయంలో అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకు సంబంధించిన అన్ని రకాల ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్, ఫిషరీస్ ఏడి వీరన్న, ఏఓ గన్యా, ఫైర్ సిబ్బంది,గజ ఈతగాళ్లు,తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

దమ్మపేట, జూన్ 24, ప్రజాజ్యోతి



గెలుపోటములు సహజమని నిరంతం ప్రజల కోసం పోరాడుదామని నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పట్టుదలతో పని చెయ్యాలని మెచ్చాకి సూచించిన కెసిఅర్ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎర్రవెల్లిలోని వారి ఫార్మ్ హౌస్ లో అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగా కెసిఅర్ ఉన్నపుడు ఎంఎల్ఏ గా మెచ్చా నాగేశ్వరరావు ఉన్నపుడు కేవలం(అతి తక్కువ సమయంలో) 2సం వ్యవధిలో నియోజకవర్గ అభివృద్ధి కోసం మంజూరు చేసిన అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి సెంట్రల్ లైటింగ్, డిగ్రీ కళాశాల, ఆర్టీవో సబ్ యూనిట్ కార్యాలయం, కోర్టు, తారు రోడ్లు, హై లెవల్ బ్రిడ్జిలు, భవనాలు, సబ్ స్టేషన్ లో మరెన్నో పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. మొదటి గెలిచే నియోజకవర్గం అశ్వారావుపేట అనుకున్నానని కానీ అమలు కానీ హామీల వల్ల వారి మాయ మాటలు నమ్మి ఇలా జరిగిందని ఎలాంటి ఇబ్బందీ లేదని రానున్న రోజుల్లో మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని అన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజల కోసమే మనం పనిచెయ్యాలని అశ్వారావుపేట నియోజకవర్గంలో ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పట్టుదలతో పని చెయ్యాలని కెసిఅర్ మెచ్చాకి సూచించారు.

## మూడేళ్ల బాలికపై అత్యాచార యత్నం

బూర్గంపహాడ్, జూన్ 24, ప్రజాజ్యోతి:



మండలం సారపాక లో దారుణం చోటు చేసుకుంది. మూడేళ్ల బాలికపై 45 ఏళ్ల వ్యక్తి అత్యాచారానికి ప్రయత్నించాడు. బాలిక ఇంటి ముందు ఆడుకుంటున్న సమయంలో వ్యక్తి పక్కనున్న ఇంట్లోకి తీసుకెళ్లి అత్యాచారానికి ప్రయత్నించాడు. బాలిక కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడ చేరుకుని నిందితుడిని బంధించి పోలీసులకు అప్పగించారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి పంపించినట్ల ఎస్సై సుమన్ తెలిపారు . నిందితుడు బీహార్ కు చెందినవాడుగా గుర్తింపు..

## అంగన్వాడీ టీచర్లకు ఈసిసిఈ శిక్షణ

ఇల్లందు, జూన్ 24, ప్రజాజ్యోతి:

జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా పూర్వ ప్రాథమిక విద్యా ప్రణాళికలకు సంబందించి అంగన్వాడీ టీచర్లకు సోమవారం ఈసిసిఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందు ఐసిడిఎస్ సిడిపిఓ యం. లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ ఐసిడిఎస్ ఇల్లందు ప్రాజెక్ట్ గల ఏడబ్ల్యూటిఎస్ ను 5 బ్యాచ్ లుగా విభజించడం జరిగిందన్నారు. ప్రతి బ్యాచ్ కు 3 రోజుల చొప్పున శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మొదట బ్యాచ్ 36 మంది అంగన్వాడీ టీచర్లకు సంజయ్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మాస్టర్ ట్రైనర్ గా ఇల్లందు, పాల్వంచ సూపర్ వైజర్లు ఏ. కవిత, శారదా వ్యవహరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏసిడిపిఓ జె. విజయకుమారి, సూపర్ వైజర్లు లక్ష్మీ కుమారి, జ్యోతి, అన్నపూర్ణ, కొమరమ్మ, జయ, సరిత, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.





# సింగరేణి నైనీ ప్రాజెక్టుకు పూర్తి సహకారం

**- త్వరలోనే అటవీ భూమి బదలాయింపునకు అన్ని చర్యలు**

**- ఒడిశా రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, పీసీసీఎఫ్తోనూ సీఎండీ**

**- మూడు నెలల్లో నైనీ నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభం సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడీ**



**కొత్తగూడెం, జూన్ 24, 2024**

సింగరేణి సంస్థ ఒడిశా రాష్ట్రంలో చేపట్టిన నైనీ బొగ్గు గని నుంచి ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికం చివరి నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ బొగ్గు ఉత్పత్తి ప్రారంభమయ్యే విధంగా, అలాగే నైనీ సమీపంలో నిర్మించతలపెట్టిన థర్మల్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన స్థలం గుర్తింపు కోసం సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు.

ఇందుకోసం సోమవారం ఆయన ఒడిశాలో ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ జెనాతో ప్రత్యేకంగా సమావేశమై నైనీ బ్లాక్కు సంబంధించి అన్ని అనుమతులు లభించిన విషయాన్ని.. అలాగే రెండో దశ అటవీ అనుమతుల్లో పొందుపరిచిన నిబంధనలకు అనుగుణంగా సింగరేణి చర్యలు తీసుకుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లుగా వన్య ప్రాణి నిర్వహణ ప్రణాళికలో పొందుపరిచినట్లుగా రూ. 39 కోట్లను కూడా డిపాజిట్ చేశామని.. దీంతో ఇప్పటి వరకు రూ. 180 కోట్లను పూర్తిగా ప్రభుత్వానికి చెల్లించినట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు ప్రారంభం కోసం కావాల్సిన 783 హెక్టార్ల అటవీ భూమిని సింగరేణికి బదలాయించాలని కోరారు. సింగరేణి ఆధ్వర్యంలో నైనీ ప్రాజెక్టుకు సమీపంలో 1600(2 X800) మెగావాట్ల థర్మల్ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రదీప్ కుమార్ జెనా మాట్లాడుతూ.. సింగరేణి నైనీ ప్రాజెక్టు నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయ సహకారాలను పూర్తిగా అందజేస్తామని హామీ ఇచ్చారు. అటవీ భూమిని వీలైనంత త్వరగా అప్పగించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. అనంతరం ఆయన ఒడిశా రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఒడిశా ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ (ఇడ్కో) ఛైర్మన్ శ్రీ హేమంత్ శర్మ ను కలిశారు. సింగరేణి త్వరలోనే నైనీ నుంచి బొగ్గు ఉత్పత్తి చేపట్టనుందని.. అయితే ఈ బొగ్గును సింగరేణి థర్మల్ విద్యుత్ అవసరాలకు వినియోగించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో నైనీ గనికి 50 కిలోమీటర్ల దూరంలోనే 1600 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు.. ఇందుకోసం సింగరేణి ఉన్నతాధికారుల బృందం గతంలో ఒడిశాలో పర్యటించి నాలుగు ప్రదేశాలను పరిశీలించిందని వివరించారు. 800 ఎకరాల స్థలం అవసరం ఉంటుందన్నారు. సంబంధిత భూములకు సంబంధించిన ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం కావాలని కోరారు. దీనిపై స్పందించిన హేమంత్ శర్మ సింగరేణి పరిశీలించిన స్థలాలపై ఇడ్కో సీజీఎం(ల్యాండ్) శ్రీ సరోజ్ కుమార్ సేథీతో మాట్లాడారు. సింగరేణికి సహకారం అందించాలని సూచించారు.

అనంతరం ఒడిశాలో ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ శ్రీ సుశాంత్ నందాను సింగరేణి సీఎండీ కలిశారు. అటవీ భూమిని బదలాయించాలని కోరగా.. ఆయన సానుకూలంగా స్పందించారు.

అనంతరం సింగరేణి సీఎండీ మాట్లాడుతూ.. అటవీ భూమి బదలాయింపు జరిగితే మూడు నెలల్లో బొగ్గు ఉత్పత్తి మొదలవు తుందని పేర్కొన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో థర్మల్ ప్లాంట్ ను ఒడిశాలో ఏర్పాటు చేస్తే సంస్థకు ఆర్థికంగా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. నైనీ జీఎం శ్రీ తుమ్మలపల్లి శ్రీనివాసరావు, జీఎం (ఎస్టేట్స్) శ్రీ బండి వెంకటయ్య, చీఫ్ ఆఫ్ పవర్ ప్రాజెక్ట్స్ శ్రీ విశ్వనాద రాజు, ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ ఎస్.మజుందార్, ఎస్ఈ(మైనింగ్) శ్రీ ప్రవీణ్ కశ్యప్ తదితరులు సీఎండీ వెంట ఉన్నారు. –చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్

## జనుము పచ్చిరొట్ట ఎరువు, మిర్చి పంటకు మంచి ఫలితం

**టేకులపల్లి, జన్ 24, ప్రజాజ్యోతి:**



మిర్చి పంటల సాగుకు ముందు జనుము పచ్చిరొట్ట ఎరువుగా వాడటంతో నేలలు సారవంతంగా మారి మంచి ఫలితం ఇస్తుందని ఏఓ అన్నపూర్ణ అన్నారు. సోమవారం టేకులపల్లి మండలం వ్యవసాయశాఖ కార్యాలయంలో ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఎక్కువ మంది రైతులు మిర్చి సాగుచేస్తున్నారన్నారు. మిర్చి పంటలో ముఖ్యంగా ఎండు తెగులు, నేలలో సౌడు ఎక్కువగా ఉండటం వలన దిగుబడి తగ్గుతున్న తరుణంలో మిర్చి పంట సాగు చేసే నేలలో ముందుగా జనుమును సాగు చేసి పూత దశలో జనుము పంటను దుక్కిలో కలయదున్నాలని సూచించారు. పచ్చి రొట్ట ఎరువుగా మారిదాని వలన నేలలో సౌడు తగ్గుతుందని పేర్కొన్నారు. మిర్చి పంటలలో ఎండు తెగులుకు కారణం అయిన కీటకాలు చనిపోటాతాయి. దాని వలన మిర్చి పంటలను ఎండు తెగులు నుంచి కొంత మేరకు తగ్గించవచ్చని తెలిపారు. రైతులకు జనుము విత్తనాలు సబ్సిడిలో అందుబాటులో ఉన్నాయని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల శిలా ఫలకాన్ని ఢీకొన్న టిప్పర్

**టేకులపల్లి, జూన్24, ప్రజాజ్యోతి:**



మండలంలోని బోడు రోడ్ సెంటర్ లో అతి వేగంతో వెళ్తున్న కేవోసీకి చెందిన టిప్పర్ వరుస రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. బోడు రోడ్డు సెంటర్ లో ఉన్న రోడ్డు విస్తీర్ణ, సెంట్రల్ లైట్లను ఏర్పాటు చేసే ప్రారంభ శిలాఫలకం ఢీకొనడంతో ధ్వంసమైన సంఘటన సోమవారం జరిగింది. ఈనెల 23న బోడు రోడ్డు సమీపంలో అతి వేగంగా వచ్చిన టిప్పర్ డివైడర్ ను ఢీకొన్న సంఘటన మరవక ముందే వెంటనే రెండో రోజు నిరంతరం ప్రజలు రద్దీగా ఉండే మండల కేంద్రం బోడు రోడ్డు సెంటర్ లో కోయగూడెం ఉపరితల గని నుంచి బొగ్గు టిప్పర్ అతి వేగంగా వచ్చి రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ ను ముందు ఉన్న ప్రారంభ శిలాఫలకాన్ని ఢీకోవడంతో ధ్వంసం అయ్యింది. ఆ సమయంలో ప్రజలతో రద్దీగా ఉన్నప్పటికీ సమీపంలో ఎవరు లేకపోవ డంతో తప్పిన పెను ప్రమాదం తప్పింది. లారీ, టిప్పర్ల వేగం డ్రైవింగ్ లైసెన్సులు, కండిషన్ లో ఉన్న లారీలు, నిరంతరం రద్దీ ఉన్న ప్రదేశాలలో వేగాన్ని తగ్గించుకొని వాహన చోదకం చేయాలని స్థానికుల విజ్ఞప్తి చేస్తున్నారు. దీనిపై సింగరేణి అధికారుల దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

## దమ్మపేటలో పోలీసుల బారీ గేట్లు

**దమ్మపేట, జూన్ 24, ప్రజాజ్యోతి**

దమ్మపేట మండలం అశ్వరావుపేట సిఐ జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో దమ్మపేట మండలంలోని నాలుగు బ్లాక్ స్పాట్స్ నందు వాహనాల వేగాన్ని తగ్గించడానికి ప్రధాన కూడలిలో బారీ గేట్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరూ కూడా రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా పాటించాలన్నారు. తప్పనిసరిగా ద్విచక్ర వాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.



## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్ జితేష్ పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్ 24, ప్రజాజ్యోతి:**

కొత్తగూడెంలోని ఆర్డీవో కార్యాలయం పక్కన ఉన్న ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వీవీ ప్యాడ్స్ లో స్లిప్పుల తొలగింపు, అడ్రస్ టాక్స్, థర్మల్ పేపర్స్ రిమూవల్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీ ఫ్యాడ్స్ నిల్వ ఉంచిన గోడౌన్ వద్ద నిరంతరం పటిష్ట భద్రత కొనసాగించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గోడౌన్ పక్కన ఉన్న పాత బిల్డింగ్ ను పూర్తిగా తొలగించి ఆ ప్రదేశంలో ఎన్నికల ప్రక్రియ సమయంలో కావాల్సిన షెడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈవీఎంలు, వీవీ ఫ్యాట్ లు పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో కలెక్టర్ సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు దారా ప్రసాద్, రంగా ప్రసాద్, కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య, బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రా కామేష్, ఆమ్ ఆద్మీ,బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం



**జూలూరుపాడు, జూన్ 24, ప్రజాజ్యోతి**

మహిళలు స్వయం ఉపాధి పొందాలనీ జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. సోమవారం జూలూరుపాడు మండల కేంద్రంలోని చంద్రుగొండ క్రాస్ రోడ్ వద్ద కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మహిళలు నైపుణ్యాన్ని సాధించి ఆయా రంగాల్లో నిలదొక్కుకోవాలన్నారు. జెపిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇడుపుల రాజు తన సొంత ఖర్చుతో మహిళలకు కుట్టు మిషన్లు అందజేసి, ట్రైనర్కు వేతనాన్నిస్తూ శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. చిన్న వయసులోనే ఫౌండేషన్ స్థాపించి వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్నలను పొందుతున్న ఇడుపుల రాజును అభినందించారు ఈ కార్యక్రమంలో జెపిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇడుపుల రాజు, ఇడుపుల అనూష ,వేల్పుల ఝాన్సీ, కృష్ణవేణి , కానిస్టేబుల్ కృష్ణ, గాంధీ, శిరంశెట్టి వినోద్ కుమార్, హనుమంతరావు పాల్గొన్నారు.

## నెలలు గడుస్తున్న రాని ఆసరా పింఛను

**- ఎదురుచూస్తున్న అభాగ్యులు**

**- బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు**

**- ఎవరిది లోపం రాష్ట్ర ప్రభుత్వాన్నిదా ! అధికారుల నిర్లక్ష్యమా!**

**చర్ల, జూన్ 24, ప్రజాజ్యోతి**

చర్ల మండల కేంద్రంలో దివ్యాంగులు, వృద్ధుల, వి తంతువుల పింఛన్ రెండు నెలలు గడుస్తున్నా అందని ఆసరా! రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఆసరా పింఛన్ అధికారుల నిర్లక్ష్యం వలన లబ్ధిదారులకు నెలలు గడుస్తున్న కూడా అందని ద్రాక్షగా మారుతున్నది. కొత్తగా వచ్చిన కలెక్టర్ అయినా మా గోడు వినిపించుకోవాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు రేగల సుధాకర్ అన్నారు. పూట గడవక ,అప్పు పుట్టక, అర్థాకలితో దివ్యాంగుల ,వృద్ధుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. రెండు నెలలు గడుస్తున్నా కూడా పింఛన్ వస్తుందని బ్యాంకులు చుట్టూ తిరిగి ,తిరిగి అలిసిపోతున్న దివ్యాంగులు, వృద్ధులు, బ్యాంకుల చుట్టూ ప్రదక్షణలు చేసిన కూడా బ్యాంకు వారికి కూడా తెలియని పరిస్థితి పింఛన్ ఎప్పుడు పడుతుందని. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ప్రతి నెల, నెల ,క్రమం తప్పకుండా మొదటి వారంలో ఆసరా పింఛను వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ద్వారా ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.

## ప్రజల మధ్యనే ఉండండి

**- సమస్యల పరిష్కారానికి కృషి చేయండి**

**- మాజీ ఎమ్మెల్యే మెచ్చాకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనలు**



*అశ్వారావుపేట, జూన్ 24, ప్రజాజ్యోతి:* ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అశ్వారావు పేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరా వుకు పలు సూచన చేశారు. సోమవారం హైదరాబాదులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను మాజీ ఎమ్మెల్యే మెచ్చా మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా కెసిఆర్ తమ ప్రభుత్వం లో మంజూరైన పనుల పురోగతిని మెచ్చాను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే మరలా మన ప్రభుత్వం ఏర్పడుతుందని, కాంగ్రెస్ పార్టీ చెప్పిన పలు మోసపూరిత హామీల వల్ల ప్రజలు మభ్యపడ్డారని నిజానిజాలు తెలుసుకుంటారన్నారు. బీఆర్ఎస్ అంటే ప్రజల పక్షం అని అధికారం ఉన్నా లేకున్నా ప్రజల కోసమే మనం పని చేయాలన్నారు. తప్పకుండా మీరు ఇచ్చిన సూచనలకు అనుగుణంగా పనిచేస్తామని మెచ్చా కేసీఆర్ కి తెలిపినట్లు పేర్కొన్నారు.

## మీకోసం మేమున్నాం కమిటీ ద్వారా

**- పేదలకు సేవ చేయాలని దృఢ సంకల్పం చాలా గొప్పది**



*చర్ల, జూన్ 24, ప్రజాజ్యోతి*

చర్ల మండలం, గొమ్ముగూడెం పంచాయతీ పరిధిలో గాంధీ నగర్ గ్రామం లో భార్యాభర్తలకు ఇద్దరికి ఒకేసారి క్యాన్సర్ రావడం చాలా బాధాకరం. కూలి పనులు చేసుకుంటూ జీవన సాగిస్తూ నలుగురు ఆడపిల్లలు పెళ్లిళ్లు చేయడానికి వాళ్ల జీవితాన్ని ధార పోసిన పరిస్థితిలలో ఇద్దరికీ క్యాన్సర్ వ్యాధి రావడం , కుటుంబం తినడానికి తిండి లేక ,సరైన ఇల్లు లేక, మందులు కొనుక్కొని లేని పరిస్థితులలో చాలా ఇబ్బందులు గురవుతూ కష్టాలు పడు తున ,ఈ బీద కుటుంబాన్ని ఆదుకోవాలని మీకోసం మేమున్నాం కమిట సభ్యులను కోరింది. అడిగిన వెంటనే స్పందించి మీకోసం మేమున్నాం కమిటీ సభ్యులు దాతల ద్వారా సేకరించిన ఫండ్ ను 15000/- పది హేను వేల రూపాయలను క్యాన్సర్ సోకిన కోడి రెక్కల బాబురావు ,పద్మలకు సంస్థ కార్యదర్శి ముమ్మనేని అరవింద్ చేతుల మీదుగా అందించడం జరిగినది. పేదలను ఆదుకోవడంలో ఉన్న తృప్తి మనం ఏం చేసినా కూడా రాదని ఆ సంస్థ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ అన్నారు. కష్టకాలంలో ఉన్న ప్రతి బీద కుటుంబానికి ఆదుకోవడంలో మీకోసం మేమున్నాం కమిటీ ఎల్లప్పుడు తోడు ఉంటుందని తెలిపారు. మీకోసం మేమున్నాం కమిటీకి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేకత కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డ ప్రభుదాస్ ,పొనగంటి కృష్ణ, గూబ సురేష్, దొడ్డి సూరిబాబు, మండలోజు చారి, ప్రతాప్, మాధవరావు ,రవి తదితరులు పాల్గొన్నారు.

## పాయంని పరామర్శించిన హెచ్ ఆర్ సీ సభ్యులు



*మణుగూరు రూరల్, జూన్ 24, ప్రజాజ్యోతి:*

పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాతృ మూర్తి పాయం రాములమ్మ ఇటీవల కాలం చేసినందుకు చింతిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. సాయంత్రం పాయం స్వగృ హానికి వెళ్లి వారిని పరామర్శించి, కీర్తిశేషులు రాములమ్మ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జాతీయ వినియోగదారుల మానవ హక్కుల పరిరక్షణ సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు బల్ల సందీప్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీర్నాకి నవీన్ ఇంకా ఇతరు లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మణుగూరు డిగ్రీ కళాశాలకు 5 కోట్ల నిధులు విడుదల

**- ఉత్తర్వులు జారీ చేసిన ఉన్నత విద్య శాఖ కమిషనర్**

*మణుగూరు, జూన్ 24, ప్రజాజ్యోతి:*

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు గత సంవత్సరం నాక్ బీ గ్రేడును సాధించి ఐదు కోట్ల నిధులకు అర్హత సాధించగా పీఎం ఉష ద్వారా ఐదు కోట్ల నిధులను విడుదల చేస్తూ ఉన్నత విద్యాశాఖ కమిషనర్ బురా వెంకటేశం ఉత్తర్వులను జారీ చేశారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో నెలకొల్పబడి అంచెలంచెలుగా అనేక సౌకర్యాలతో అభివృద్ధి చెందుతున్న మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఈ నిధులతో ఆధునికమైన సౌకర్యాలని సమకూర్చుకోవడానికి అవకాశం లభించినట్లు అవుతుంది. ఉన్నత విద్య కమిషనర్ బురావెంకటేశం నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా నూతన భవన నిర్మాణం కోసం 4 కోట్ల 30 లక్షల నిధులను కేటాయించడం తోపాటు ఆధునిక డిజిటల్ క్లాస్ రూమ్స్ కోసం సుమారు 40 లక్షల రూపాయలు, కళాశాల ఫర్నిచర్ కోసం సుమారు 10 లక్షల రూపాయలు, సైన్స్ ల్యాబ్ల ఆధునికీకరణ కోసం 20 లక్షల



రూపాయలు కేటాయించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాస్ పత్రిక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. ఈ నిధుల కేటాయిం పుతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు సకల సౌకర్యాలతో గిరిజన విద్యార్థులకు అందుబాటులోకి రానుందని విద్యార్థులందరూ దీనిని ఉపయోగించుకొని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఈ నిధుల విడుదల కోసం సహకరించిన ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బూరా వెంకటేశంకు, పీఎం ఉషా స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ సౌందర్య జోసెఫ్ కు, కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేంద్ర సింగ్ కు, ఆర్జెడి డాక్టర్ యాదగిరికు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కళాశాల పియంఉష కోఆర్డినేటర్ డాక్టర్ అబ్దుల్ కరీంకు, నాక్ కోఆర్డినేటర్ జూపూడి అనిల్ కుమార్ కు కళాశాల ప్రిన్సిపల్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాస్ మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతంలో ఏర్పాటు చేసిన కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఎంతో అదృష్టవంతులని హైదరాబాదు లాంటి ప్రాంతాలలో అందుబాటులో ఉన్న డిజిటల్ క్లాస్ రూమ్స్ తో పాటు అనేక ఆధునిక ల్యాబ్ సౌకర్యాలు కళాశాలకు అందుబాటులోకి రావడం తనకు గల గర్వంగా ఉందని అన్నారు. ఉన్నత విద్యాశాఖ ద్వారా సెట్విన్ సంస్థ కళాశాలకు అవసరమైన ఆధునిక పరికరాలు అందిస్తుందని వెంటనే ఈ పరికరాలు విద్యార్థులకు అందుబాటులో వస్తాయని తెలియజేశారు. నూతనంగా కళాశాలలో చేరే విద్యార్థులకు హైదరాబాద్ స్థాయి విద్యను అందించడానికి ఒక అద్భుతమైన అవకాశం ఇక్కడ లభించడం జరిగిందని దీని వినియోగించుకొని విద్యార్థులను అత్యున్నత ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దడానికి అధ్యాపకులంతా కృషి చేయాలని ఈ సందర్భంగా అధ్యాపకులను కోరారు.

# ఏపీపీ కార్యాలయమును తనిఖీ చేసిన చైర్మన్ చంద్రశేఖర్

*బూర్గంపాడు, జూన్ 24, ప్రజాజ్యోతి:*

జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు బూర్గంపాడు మండల పరిషత్ కార్యాలయం ను ఆకస్మికంగా సందర్శించి సిబ్బందితో సమావేశమై కార్యాలయ సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యాలయం నందు ఖాళీఅయిన అటెండర్ పోస్టులను వెంటనే నియామకాలు జరిపుతామని హామీ ఇచ్చారు. మేజర్ గ్రామపంచాయితీలలో ప్రజల రద్దీ ఎక్కువగా వున్న ప్రదేశాలలో సామూహిక మరుదొడ్లు నిర్మాణములను ప్రభుత్వం నిధులు ఇవ్వనున్నది కాబట్టి వాటిని సద్వినియోగం చేసుకోవాలని, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో వుంచుకోని ప్రజల ఆరోగ్యం కాపాడటనికి తగు చర్యలు తీసుకోని సేవదృక్ప దంతో ప్రజల మనస్సు లకు దగ్గర అవ్వాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె. జమలారెడ్డి, ఎంపిఓ సునీల్ కుమార్, సూపరింటెండెంట్ రవీందర్, ఏపీవో విజయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ రఘు, టైపిస్ట్ మాధవి,



కార్యలయ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి ఉన్నతమైన స్థాయికి ఎదగాలి

**- మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరెడ్డి**

*బూర్గంపాడు, జూన్ 24, ప్రజాజ్యోతి:*

ప్రతి విద్యార్థి చిన్ననాటి నుండి కష్టపడి చదివి ఉన్నతమైన స్థాయికి ఎదగాలని మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరెడ్డి అన్నారు. సోమవారం మదర్ ఎన్జీవో నిర్వాకులు మాగంటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సోంపల్లి పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న బుక్స్ పెన్నులు పెన్సిల్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నతమైన స్థాయికి ఎదగాలంటే చిన్ననాటి నుండి పట్టుదలతో చదవడం ఉన్నతమైన స్థాయికి ఎదగవచ్చు అన్నారు. నేటి సమాజంలో విద్యారంగం తోనే ఆర్థిక అభివృద్ధి సాధించడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అంతేకాకుండా తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలంటే చెడు మార్గాలకు వెళ్లకుండా చదువు పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలకు పిల్లలను చేర్పించకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. దీని ద్వారా విద్యార్థి తల్లిదండ్రులపై ఫీజుల భారం తగ్గుతుంది అన్నారు. మండలంలో విద్యారంగా నికి తన సహాయ సహకారాలు అందించేందుకు ముందు ఉంటానని తెలియ జేశారు. సోంపల్లి పాఠశాల పిల్లలకు ఉచితంగా బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని



చేపట్టిన మాగంటి వెంకటేశ్వరావుని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం తన సొంత ఖర్చులతో తీసుకువచ్చిన బుక్స్ పెన్నులు పెన్సిల్లు ప్యాడ్లను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ఆధ్వర్యంలో సొసైటీ మాజీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, మాగంటి వెంకటేశ్వరరావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ ,రవి ,తిరుపతమ్మ ,మాజీ సర్పంచ్ తాటి వీరాంజనేయులు, పండగ రాములు, గాదె నర్సిరెడ్డి ,మొరంపల్లి బంజర్ మాజీ ఉపసర్పంచ్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, మొరంపల్లి బంజర సొసైటీ డైరెక్టర్ బత్తుల కొండారెడ్డి, సోంపల్లి గ్రామస్తులు బోరం సంపత్ కుమార్ ,నస్మూరి క్రాంతి కుమార్, కనుకు మోహన్ రావు ,పెంకె నాగేంద్రబాబు, బోరం రవి, పాఠశాల సిబ్బంది బర్ల అనసూర్యమ్మ, సూదిరెడ్డి సూరమ్మ పాల్గొన్నారు.

## రామచంద్రయ్యకు నివాళులు అర్పించిన సిద్దెల

*మణుగూరు, జూన్ 24, ప్రజాజ్యోతి :* పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు, డిసిసిబి మాజీ డైరెక్టర్ బోయిళ్ళ రమణయ్య.



# విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి: డేవిడ్ రాజ్

భద్రాచలం, జూన్ 24, ప్రజాజ్యోతి

గిరిజన సంక్షేమ శాఖ ఆదినములో పనిచేయుచున్న పాఠశాలలు ప్రారంభమైనందున, వాతావరణ మార్పు వలన పాఠశాలల్లో చదివే విద్యార్థినీ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ సంబంధిత యూనిట్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో ఇన్చార్జి ప్రాజెక్టు అధికారి జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి గిరిజన దర్బార్ లో అర్జీలు సమర్పించడానికి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ గిరిజన దర్బార్లో వివిధ సమస్యలపై అర్జీలు పెట్టుకున్న గిరిజనుల



దరఖాస్తులను యూనిటీ అధికారులు ఎన్ని దరఖాస్తులు వచ్చినవి సంబంధిత రిపోర్టును గ్రామాల వారీగా ఐటీడీఏ కార్యాలయంలో అందజేయాలని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు, స్వయం ఉపాధి పథకాల రుణాల కొరకు, పట్టా భూములకు రైతుబంధు రుణాల కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయం కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక వెసులుబాటు కల్పించుట కొరకు, ట్రైకర్ రుణాలు ఇప్పించుట కొరకు, గురుకులం కళాశాల, పాఠశాలల్లో సీట్లు ఇప్పించుట కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం అందించుట కొరకు, గిరిజన గ్రామాలలో వ్యవసాయ భూములకు కరెంటు, బోరు, మోటారు ఇప్పించుట కొరకు, నూతనంగా చేపల సొసైటీలు ఏర్పాటు చేసుకొనుట కొరకు, ఒంటరి మహిళ, వితంతు మహిళ పెన్షన్ల కొరకు, అలాగే ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ సంబంధించిన ప్రోత్సాహకాలు ఇప్పించుట కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు దరఖాస్తు చేసుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్లో వచ్చిన అర్జీలు అన్ని సంబంధిత యూనిట్ అధికారుల నుండి తీసుకొని గ్రామాల వారీగా ఆన్లైన్లో పొందుపరచి, అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, గురుకులం ఆర్ సి ఓ వెంకటేశ్వరరాజు, ఎస్.ఓ సురేష్ బాబు, డి టి ఆర్ ఓ ఎఫ్ శ్రీనివాస్, ఏపీవో పవర్ మునీర్ పాషా, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, ఏసీఎంఓ రమణయ్య, కొండరెడ్ల విభాగం అధికారి నరేష్, హెచ్ఈ ఓ దుర్గయ్య, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ, సిబ్బంది ప్రమీల బాయ్, సుగుణ, సులోచన, రాం దాస్, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# సకిని రామచంద్రయ్యను ప్రభుత్వాలాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించాలి

మణుగూరు, జూన్ 24, ప్రజాజ్యోతి:

మణుగూరు మండలం కూనవరం గ్రామానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య ఆదివారం మృతి చెందారు. విషయం తెలియగానే సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్యగారు మరియు జిల్లా నాయకులు సందర్శించి సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సకిని రామచంద్రయ్య ను ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య గారిని సకిని రామచంద్రయ్య కుటుంబ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఆనాడు టిఆర్ఎస్ ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించిందని , దానికి సంబంధించిన కోటి రూపాయలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించి, కోటి పైసలు కూడా ఇవ్వలేదని వారు ఆవేదనతో తెలియజేశారు.. కుటుంబ సభ్యుల కోరిక మేరకు ప్రభుత్వం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని బి . అయోధ్య గారుకోరారు. సందర్శించిన వారిలో ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి



కుమారి, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ, సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్,గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సోందే కుటుంబరావు, ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా నాయకులు మంగి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# నామా వెంకటేశ్వరరావుని పరామర్శించిన ఏఐటీయూసీ నాయకులు

మణుగూరు, జూన్ 24, ప్రజాజ్యోతి:

గత కొన్ని నెలల క్రితం ఖమ్మంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తలకు గాయమై హైదరాబాదులో చికిత్స పొంది కోలుకుంటూ ఇటీవల మణుగూరు తమ స్వగృహానికి చేరుకున్న మాజీ సింగరేణి కార్మిక నాయకులు నామా వెంకటేశ్వరరావు (61) గారిని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మరి కొంతమంది ముఖ్య నాయకులు స్థానిక నాయకులు నామా స్వగృహంలో పరామర్శించారు. గత కొన్ని నెలలుగా హైదరాబాదులో ఉండి ఆయన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ సేవలందిస్తున్న ఆయన సతీమణిని అండగా నిలబడ్డ వారి కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. నామా వెంకటేశ్వర త్వరగా కోలుకోవాలని తిరిగి కార్మిక వర్గానికి సేవలందించే స్థాయికి ఆయన ఆరోగ్యం మెరుగుపడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ,కేంద్ర



కమిటీ సభ్యులు వంగా వెంకట్, కృష్ణమూర్తి, మణుగూరు బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్ ,రామనర్సయ్య, మేకల ఈశ్వర్ , శనిగరపు కుమార్ స్వామి, జానకి ప్రసాద్, సత్యనారాయణ, ఎండి ఇమాముద్దీన్, భీమ్ సేన్, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మగౌరవ కవాతుకు సిద్ధమవుతున్న మాదిగ పల్లెలు : నల్లగట్ల వెంకన్న మాదిగ

భద్రాచలం, జూన్ 24, ప్రజాజ్యోతి

ఈ రోజు భద్రాచల పట్టణ కేంద్రంలో ఎంఆర్ పీఎస్, మరియు అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టీరింగ్ కమిటీ కన్వీనర్ నల్లగట్ల వెంకన్న మాదిగ పాల్గొని మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో 1994 జులై 07 న ప్రారంభమైన ఎంఆర్ పీఎస్ ఉద్యమం జూలై 07- 24 నాటికి 30 సంవత్సరానికి అడుగుపెడుతున్న సందర్భంగా మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జూలై 7న వరంగల్లో నిర్వహించే ఆత్మగౌరవ కవాత్ ను జయప్రదం కై ప్రతి ఒక్క నాయకులు శ్రమించాలని అన్నారు. మూడు దశాబ్దాల ఉద్యమ ప్రస్థానంలో మాదిగ జాతి ప్రయోజనాలే కాక ఈ సమాజంలోనీ సబ్బండ వర్గాల ప్రజల కోసం గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుతో ప్రభుత్వాలపై యుద్ధం చేసి అనేక సంక్షేమ ఫలితాలు అందించిన పేదలకు ఇచ్చిన ఘనత ఎం ఆర్ పి ఎస్ ఉద్యనికే దక్కుతుందని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల గ్రామ, మండల, నూతన నిర్మాణం చేపట్టి ఆత్మగౌరవ కవాతు కోసం విద్యార్థులు , యువకులు, మహిళలు,మేధావులు, ఉద్యోగులు ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భాగస్వామ్యులను చేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు. కవాతుకు వచ్చే ప్రతి ఒక్కరు తెల్లచొక్కా ,నల్ల పాయింటు, డ్రెస్ కోడ్ తో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంఎస్పిజిల్లాఅధికార ప్రతినిధి అలవాల రాజా మాదిగ పెరియార్ , ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత, ఎమ్మార్పీఎస్ పట్టణ ఉపాధ్యక్షులు పింగిలి నాగరాజు మాదిగ, నారపోకు దేవేంద్ర మాదిగ, కొప్పుల వినోద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక



భద్రాచలం, జూన్ 24, ప్రజా జ్యోతి

వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు చింతూరు వెంకటరావు గారి ఆదేశాల మేరకు భద్రాచలంలోని ఎన్జీవో భవనంలో చింతూరు గాంధీ అధ్యక్షతన జరిగింది. వాడబలిజలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, విద్య, వైద్య రంగాల్లో వెనుకబడి ఉన్నారని వారి అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలని కుల సర్టిఫికెట్లు,మత్స్య సొసైటీలో ప్రాతినిధ్యం,ఉండాలని, భవిష్యత్తు కర్తవ్యాలు నిర్ణయించుకుని వాడబలిజల అభివృద్ధికి కార్యచరణ పై చర్చించుకోవడం జరిగింది, అనంతరం రాష్ట్ర కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్,ఉపాధ్యక్షులు గార ఆనంద్,గగ్గూరి రమణయ్య, ప్రధాన కార్యదర్శి బోడింకి చందు, కోశాధికారి బోట రమణయ్య, అధికార ప్రతినిధులు చింతూరి వెంకటరావు, తోట మల్లికార్జున్ రావు, తోట నాగేశ్వరరావు, చింతూరి గాంధీ,బోడంకి మహేష్, అల్లి నాగేశ్వరరావు,బద్ది శీను,కొప్పుల మురళి,తోట ప్రశాంత్, బొల్లె నరేష్,సంకపాప గణపతి,జిల్లెడ వెంకటేష్,గార మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి




చర్ల, జూన్ 24, ప్రజాజ్యోతి:

పోడు భూములకు పట్టాలివ్వాలని కలివేరులో గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ గ్రామ సభకి ప్రజా ప్రతినిధులు మండల పరిషత్ అధికారులు పారెస్ట్ అధికారులు పోలీస్ అధికారులు రెవిన్యూ అధికారులు పోడుభూముల కమిటీ సభ్యులు ప్రజలు అందరూ హాజర్ కావాలని, ఈ సందర్భంగా ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఇర్ప సమ్మక్క,కలివేరు గ్రామ పంచాయతీ కార్యదర్శి స్రవంతి తో మాట్లాడుతూ 28వ తారీకు శుక్రవారం నాడు గ్రామసభ నిర్వహిస్తాము అని దీనికి అందరిని కూర్చోబెట్టాలని లింగాల కాలనీ గ్రామస్తులతో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఇర్ప సమ్మక్క మాట్లాడుతూ 1980లో బట్టుగూడెం గ్రామంలో పోడుకొట్టుకొని సాగు చేసుకుని అనేక రకాల పంటలు వేసుకొని సాగులో ఉన్నారు. పోలీసు దాడులను ఫారెస్ట్ దాడులను ఎదుర్కొని కేసులపాలై కేసు కాయితాలు ఐటీడీఏ నుంచి వచ్చిన నోటీసులు తీసుకోని కొంతమంది నాయకులు ప్రజాప్రతినిధులు ఫారెస్ట్ అధికారులు కుమ్మక్కయి వేరే వారికి పట్టాలు చేశారు అయినా కొంత భూమి ఉన్నది. ఆ భూమిలో లింగాల కాలనీ గ్రామస్తులు గత 20 సంవత్సరాల నుంచి సాగులో ఉన్నారు.

ఈ సాగులో ఉన్న భూమిని గ్రామసభ నిర్వహించి అధికారుల సమక్షంలో ప్రజాప్రతినిధులు సమక్షంలో ప్రజల సమక్షంలో ఇరువురి చుట్టుపక్కల ఊర్లను ఎంక్వయిరీ జెసి ఆ భూమిలో ఎవరికైతే అధికారం ఉన్నదో హక్కు ఉన్నదో హక్కు పత్రాలు ఇవ్వాలని చెప్పి ఈ కార్యక్రమంలో ఇర్పదుర్గ ,బుర్ర సమ్మక్క, కళ్ళు రాజలక్ష్మి బుర్ర సీతమ్మ, మడకం కనకమ్మ, కల్లూరు నాగమణి కాక సావిత్రి, కనితి రాజమ్మ, కల్లూరు జయ, ఇరుప వీరమ్మ, సాయం కమల వెల్కమ్ పార్వతి కనితి రమ్య పోడియం బాయమ్మ పోడియం సమ్మక్క కల్లూరు పావని పోలిపోయిన సుజాత కల్లూరు అనిత అలవాల విజయలక్ష్మి అలవాల కౌసల్య రవీంద్ర పోడియం కిరణ్ కల్లూరి రాజు అలవాల రమేష్ బొర్రా విజయరావు, శివ అలవాల సాంబ ఇర్పా నారాయణ ఇరుప బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ బాలుడికి పుస్తకాలు అందజేసిన ముద్రగడ




**ఇల్లందు, జూన్ 24, ప్రజాజ్యోతి:**

పట్టణంలో 17వ వార్డులో నివసిస్తున్న మనోహర్ అనే విద్యార్థి తల్లిదండ్రులు లేవనప్పటికీ తాత సాంబయ్య వద్ద ఉండి ప్రైవేట్ స్కూల్లో నాల్గవ తరగతి చదువుకోనేందుకు పుస్తకాలు లేకపోవడంతో విషయం తెలుసుకున్న టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ ముద్రగడ వంశీ సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ మనోహర్ కు తన చదువుకు ఆర్థిక పరిస్థితులతో ఇబ్బంది అవ్వడంతో తన మనవడికి కావాల్సిన బుక్స్ ను ఇప్పించాల్సిందిగా వారి తాత సాంబయ్య ముద్రగడ వంశీని సంప్రదించిన వెంటనే బుక్స్ తో పాటు ఇతర సామాగ్రిని ఇప్పించడం జరిగిందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరు చదువుకోవాల్సిన అవసరం ఉందని, తల్లిదండ్రులు లేని పిల్లలను చదివించుకోవాల్సిన బాధ్యత సమాజంపై కూడా ఉందని పేర్కొన్నారు. మొదటి నుండి తనకు ఉన్నదాంట్లో నలుగురికి సాయం చేస్తూ వస్తున్నానని, అదేవిధంగా ఇలాంటి పిల్లలకు కావాల్సిన చదువుకు సంబంధించిన అన్ని విషయాల్లో తన చేతనైనా సాయం చేస్తూ వస్తున్నానని తెలిపారు. మనోహర్ చదువుకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు శ్యామ్ తీవారి, వాసం వినీత్, శ్యామ్ మాస్టర్ పాల్గొన్నారు.

## నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలి



**ఇల్లందు, జూన్ 24, ప్రజాజ్యోతి:**

నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై బిజెపి ప్రభుత్వం వెంటనే విచారణ జరపాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక గాంధీ భవన్ లో బిజెపి మోడీ ప్రభుత్వంపై నిరసన తెలుపుతున్న తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఇల్లందుకు చెందిన మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి సైతం హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీతా రావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కాలయాపన చేయకుండా మరల నీట్ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష అవకతవకలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంతో కష్టపడి చదివి నీట్ పరీక్ష రాసిన 24 లక్షల మంది అభ్యర్థుల జీవితాలను బీజేపీ ప్రభుత్వం నాశనం చేశారని విమర్శించారు. అనంతరం బిజెపి కార్యాలయం ముట్టడికి వెళ్తున్న మహిళా కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకోగా, మోడీకి హటావో దేశ్ కు బచావో, మోడీ డౌన్ డౌన్ నినాదాలు చేశారు.




# దాహార్తిని తీర్చేందుకు రూ.124.48 కోట్లతో మంచినీటి పథకం

**సెంట్రల్, స్టేట్, మున్సిపల్ నిధులతో ఏర్పాటు..**

**27న శంకుస్థాపనకు రానున్న భట్టి, కోమరెడ్డి, తుమ్మల, పొంగులేటి..**

**మున్సిపాల్టీ ని కార్పోరేషన్ చేసేందుకు కృషి..**

**విలేకరుల సమావేశంలో కూనంనేని..**



**కొత్తగూడెం, జూన్ 24, ప్రజాజ్యోతి :**

కొత్తగూడెం దాహార్తిని తీర్చేందుకు రూ.124.48 కోట్ల సంయుక్త నిధులతో మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశిరావు తెలిపారు. సోమవారం స్థానిక తాటిపెల్లి రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచినీటి పథకం శంకుస్థాపనకు ఉప ముఖ్య మంత్రి మల్లుభట్టివిక్రమార్కతో పాటు జిల్లా ఇంచార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి హాజరవుతున్నారని చెప్పారు. కొత్తగూడెంలో మంచినీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇందుకు శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచన చేసామన్నారు. కిన్నెరసాని నుండి కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధితో పాటు ఇతర ప్రాంతాలకు 150 కి.మీ మేరా నూతన పైపులైన్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇందు కోసం ఖర్చుయ్యే మొత్తంలో 60 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు, 30 శాతం రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు 10 శాతం మున్సిపల్ నిధులు వెచ్చిస్తారని అన్నారు. ఈ నీటి పథకంలో భాగంగా ఇల్లెందు క్రాస్ రోడ్ వద్ద 2.65 లక్షల లీటర్ల నీటిని ప్రతి రోజు శుద్ధి చేసే కేంద్రం ఉంటుంది. శుద్ధి చేసిన నీటిని హైలెవల్ ట్యాంకులకు సరఫరా చేసి అక్కడి నుండి ఇంటింటికీ సరఫరా చేస్తారని చెప్పారు. ఇందు కోసం పాతకొత్తగూడెంలో 20 లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకు, విశ్వనాథ్ కాలనీలో 10 లక్షల లీటర్లు, రామవరంలో 8 లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పైపులైన్ల నిర్మాణం సమయంలో పాత పైపులైన్ల లీకులను పూడ్చటంతో పాటు ప్రతీ ఒక్కరికీ నీరు సరఫరా అయ్యేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా అనునిత్యం పర్యవేక్షణ చేస్తూ ప్రజా కట్టడాలు కలకాలం నిలిచేలా చర్యలు తీసుకుంటామన్నారు.. అదే విధంగా రూ.4 కోట్లతో పోస్టాఫీస్ సెంటర్, జివి మాల్ ఏరియాలతో పాటు సెయింట్ మేరీస్ స్కూల్ ఎదురుగా వర్షపు నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వర్షపునీరు రోడ్లపై నిలవకుండా నేరుగా బైపాస్ రోడ్ కలిసేకిందికి పోయేలా, మరో వైపు గోదుమ వాగులో కలిసే డ్రైనేజీల డిజన్ చేస్తున్నట్లు చెప్పారు. అదే విధంగా ముర్రేడువాగుపై రెండో వంతెన పనులు పూర్తి కాగానే ఆ బ్రిడ్జీతో పాటు వేపలగడ్డ వద్ద ఏర్పాటు చేసిన రైల్వే వంతెనను మరో సారి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ముర్రేడు వాగు ఇరువైపులా కోతకు గురికాకుండా రూ.30 కోట్లతో రివిట్మెంట్ కోసం ప్రతిపాదనలు చేసి ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిపారు. సింగరేణి, కేటిపిఎస్ సిఎస్ఆర్ స్కీం నిధులు సక్రమంగా విడుదలయ్యేలా చూసి పాల్వంచతో పాటు కొత్తగూడెంలోన్ని అన్ని ప్రాంతాలకు రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలను కలుపుతూ మున్సిపల్ కార్పోరేషన్గా చేసేందుకు ప్రభుత్వానికి నివేదిక సమర్పించామని, దీనిపై అధ్యయనం జరుగుతోందన్నారు ఎయిర్పోర్టు విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని, సీతారామ ప్రాజెక్టు జలాలు కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని ప్రతీ ఎకరాకు అందేలా ప్రభుత్వాన్ని కోరామని, అందుకు సానుకూల స్పందన లభించిందన్నారు. కేటిపిఎస్ లో 800 మెగావాట్ల విద్యుత్ స్టేషన్ ఏర్పాటుకు చేసేందుకు కృషి చేస్తున్నామని, త్వరలో బైపాస్ రోడ్లు, స్పోర్ట్స్ కాంప్లెక్స్ విషయంలో ప్రభుత్వంతో కూలంకుషంగా మరోసారి చర్చించి నిధులు రాబట్టేందుకు కృషి చేస్తామని. కొత్తగూడెం నియోజకవర్గం రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేంకు అన్ని విధాలా ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చి అభివృద్ధి చేసి తీరుతామని చెప్పారు.

**సింగరేణి పరిరక్షణకు త్యాగాలకైనా సిద్ధం**

–సింగరేణిని ప్రైవేటీ కరణ చేసి బొగ్గు గనులు వేలం వేసేందుకు నరేంద్రమోడి ఆధ్వర్యంలో కేంద్ర యోచిస్తోందని, దీనికి ఇక్కడి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సిద్ధపడుతున్నారని, తెలంగాణ కొంగుబంగారమైన సింగరేణిని కాపాడుకునేందుకు ఎంతటి త్యాగాలకైనా సిద్ధమే అని కూనంనేని అన్నారు. 80 శాతం ఇప్పటికే ప్రైవేటీ కరణవైపు నడుస్తోందని, కోయగూడెంలో అ–రవిందో కంపెనీ పనులు చేస్తోందని, రామకృష్ణాపురం, సత్తుపల్లి మైన్లను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే కుట్రలు సాగుతున్నాయన్నారు. గుజరాత్, ఒడిస్సాలో బొగ గనులను ప్రభుత్వమే నిర్వహిస్తుంటే ఇక్కడ ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నాలు 2/2 చేటరన్నారు. సింగరేణి పరిరక్షణకు త్వరలో కార్యచర్యణ ప్రకటిస్తామని, ఆమరణదీక్ష చేసి రక్షించుకుంటామని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, దుర్గరాశి వెంకన్న, , మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, యూసుఫ్, ధర్మరాజు, సత్యనారాయణ చారి, మునిగడప పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫ్యామిలీ డే వేడుకలు

**ఇల్లందు, జూన్ 24, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జెకే కాలనీ సిఈఆర్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ఫ్యామిలీ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జియం జాన్ ఆనంద్ మాట్లాడుతూ సింగరేణిలో ఎన్నడూ లేని విధంగా ఫ్యామిలీ డే వేడుకలను నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ వేడుకల వల్ల ఉద్యోగులు, యాజమాన్యం మధ్య సత్సంబంధాలు మెరుగుపడతాయని, తద్వారా ఎలాంటి భిన్న అభిప్రాయాలు లేకుండా అందరూ ఒక తాటిపైకి వచ్చి సంస్థ నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించడం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్, ఎస్ఓటూ జియం మల్లారపు మల్లయ్య, వైసిఓఏ లేడీస్ క్లబ్ సెక్రటరీ మణి మల్లయ్య, డిజియం (పర్సనల్) జీవి. మోహన్ రావు, సిఈఆర్ క్లబ్ హెూనరరీ సెక్రటరీ గోళ్ళ సుధాకర్, గుర్తింపు సంఘ బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, సిఈఆర్ క్లబ్ మెంబర్స్ సుందర్, వెంకటేశ్వర్లు, ఇమ్తియాజ్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.





